క్లుప్తంగా

కార్మికుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న వాసుదేవరావు

పాలకొల్లు సెంట్రల్: కార్మికులు ఐక్యతతో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని రైస్ మిల్లుల కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు అన్నారు. మంగళవారం స్థానిక మహిళా భవనంలో రైస్ మిల్లు కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముందుగా ఆర్ఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ పాలకొల్లులో కార్మికులు మధ్య ఐక్యత లేకపోవడం వల్లే సరైన వేతనం పొందలేకపోతున్నారన్నారు. కార్మికవర్గం విచ్ఛిన్నం అవ్వడం వల్లే యాజమాన్యం అధిక లాభాలు పొందడానికి కారణమన్నారు. కార్మికునికి కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పాలకొల్లులో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని అన్నారు. డిస్పెన్సరీ లేకపోవడం వల్ల కార్మికులు అన్ని విధాలా నష్టపోతున్నారన్నారు. యాజమాన్యం ప్రతి కార్మికుడికీ సక్రమంగా పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని కోరారు. రానున్న కాలంలో సంఘాలతో సంబంధం లేకుండా ఉమ్మడి నోటీసులతో మంచి అగ్రిమెంట్లు సాధించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దిగుబాటి రాజగోపాల్, గుబ్బల సత్యనారాయణ, సంఘ కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్ వేగి రత్తయ్య, తాడి వెంకటేష్, ఆకుల ప్రసాద్, వీరవల్లి సత్యనారాయణ, మల్లుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

6న అంతర్జాతీయ లఘు చిత్ర పోటీలు



ఆటగదరా శివ లఘు చిత్రంలో ఓ సన్నివేశం (ఫైల్)

పాలకొల్లు సెంట్రల్: జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 6న పాలకొల్లులో అంతర్జాతీయ లఘు చలన చిత్ర ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో భాగంగా పాలకొల్లు పట్టణానికి చెందిన ఈరంకి కాశీ విశ్వనాథం తీసిన ఆటగదరా శివ లఘు చిత్రం ప్రదర్శనకు ఎంపికైనట్లు కాశీ మంగళవారం విలేకరులకు తెలిపారు. లఘు చిత్ర ప్రదర్శనకు ఎంపిక కావడంపై గాయత్రి స్మార్త పురోహిత సంఘం, క్షీరారామ బ్రాహ్మణ సంఘం, జై బ్రాహ్మణ్ గ్రూప్, పాలకొల్లు కళా పరిషత్ సభ్యులు, అభినందనలు తెలియజేశారు. మద్దూరి సూరిబాబు, నుదురుపాటి శ్రీనివాస్ శర్మ, తనికెళ్ల శ్రీనివాస్, సోమంచి శ్రీనివాస శాస్త్రి, పెండ్యాల భవానీ, నిట్టల శైలజ, కె.వి కృష్ణవర్మ, మేడికొండ శ్రీనివాస్, జక్కంపూడి కుమార్, మానాపురం సత్యనారాయణ తదితరులు కాశీని అభినందించారు.

ఉత్సాహంగా వినాయకుని ఉత్సవాలు



కోవెల వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం

నరసాపురం రూరల్: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మంగళవారం స్థానిక కోవెల గుడి సెంటర్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఏటా భారీ గణనాథుని ఏర్పాటు చేసి అత్యంత వైభవంగా గణపతి నవరాత్రులను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రి భజనా కాలక్షేపం, భగద్గీత పారాయణం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

పేరిష్ డెలిగేట్‌గా ప్రభాకర్



విప్పర్తి ప్రభాకర్

పెనుగొండ: ఆచంట నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు విప్పర్తి ప్రభాకర్ గుమ్ములూరు పేరిష్ డెలిగేట్‌గా రెండోసారి ఎంపికయ్యారు. మంగళవారం గుమ్ములూరులో నిర్వహించిన సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. రెండోసారి ఎంపికైన ప్రభాకర్‌ను పేరిష్ పాస్టర్ జల్లి ఆనందరావు, మార్కిపేట పేరిష్ పాస్టర్ దాసరి లాజరస్, ఇతర ప్రాంతాల పేరిష్ పాస్టర్లు ఇంజేటి సురేష్‌బాబు, ఈద శ్రీనివాసరావు, సబ్జేలాల్ కిరణ్, జీస్ కుమారి తదితరులు అభినందించారు.

హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహారం అందజేత

పాలకొల్లు సెంట్రల్: మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక వీవర్స్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో దాత జక్కంపూడి రాంప్రసాద్ 25 మంది హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ త్యాగి, మానవత సభ్యులు బొక్కా రమాకాంత్, ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, వారధి రమణరావు, ఇంటి గోపాల్ పాల్గొన్నారు.

పేదల గుండెల్లో మహానేత పదిలం

- ఘనంగా వైఎస్ వర్ధంతి
- గ్రామాల్లో వైఎస్ విగ్రహాల వద్ద నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



యలమంచిలి: మండల పరిషత్ కార్యాలయం వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు



నరసాపురం: స్టీమర్‌రోడ్డు జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



పెనుగొండ: ఇలపర్రులో వైఎస్సార్ వర్ధంతి నిర్వహిస్తున్న దృశ్యం



నరసాపురం రూరల్: లక్ష్మణేశ్వరం గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నరసాపురం: పేదల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎప్పటికీ పదిలంగా ఉంటారని వైఎస్సార్ సీపీ కేంద్రపాలకమండలి సభ్యుడు పీడీ రాజు పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలో మంగళవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాయి. ముందుగా రైల్వే స్టేషన్ రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ ప్రతిమకు పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా స్టీమర్‌రోడ్డు జంక్షన్‌కు వెళ్లి అక్కడున్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీడీ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలనను పరిచయం చేసిందని వైఎస్సార్ మాత్రమేనని గుర్తు చేశారు. ఆయన అడుగు జాడల్లో వైఎస్ జగన్‌మోహన్ పేదలకు మరింత సంక్షేమం అందించారని తెలిపారు. కార్యక్రమంలో నరసాపురం, మొగల్తూరు జెడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు అధ్యక్షుడు బుజ్జి, సీనియర్ నేతలు షేక్ బులిమస్తాన్, నల్లిమిల్లి జోసఫ్, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్, మత్స్యకార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు తిరుమాని నాగరాజు, బర్రి శంకరం, బందన పూర్ణచంద్రరావు, కావలి నాని, కేసీఆర్, కౌన్సిలర్లు చిట్టూరి కృష్ణ, ద్వారా గంగా భవానీ, సిర్రా కాంతమ్మ, యర్రా శ్రీను, భారతి విజయరాజు, సోమరాజు భరత్, పతివాడ మార్కండేయులు, వంగలపూడి జక్కరయ్య, షాన్‌వాజ్‌ఖాన్, ఎండీ భాషాఖాన్, బళ్ల తాతాజీ, చల్లా సత్యనారాయణ, మల్లాడి బుజ్జి, పాలపర్తి బోస్, నిడమోలు ఉమ, కాకిలేటి ఆనంద్, శిరిగినీడి వెంకన్న, మొగల్తూరు మండల అధ్యక్షుడు, రేవు నారాయణ రాజు, రేవు రాంబాబు, కడలి రాంబాబు, నక్కా లక్ష్మీనారాయణ, తెన్నేటి గిరి, కాకిలేటి ఆనంద్, నిప్పులేటి సత్యనారాయణ, కడి పెద్దిరాజు, నడపన చిన్న తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అని పలువురు నేతలు పేర్కొన్నారు. ఆయన రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నరసాపురం మండలంలోని అన్ని గ్రామాల్లోను ఉన్న వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు ఆయన అభిమానులు, వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మణేశ్వరం, వేములదీవి, రాజుల్లంక, కొప్పర్రు, కొత్తనవరసపురం, సీతారామపురం, పాతనవరసపురం, చిట్టవరం తదితర గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. లిఖితపూడిలో జరిగిన కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు చొప్పల సూర్యప్రకాష్ రావు, పీతాని మురళి, వంగలపూడి రవి, నామవరపు రమేష్, దిగమర్తి రాముడు, దీపాటి పద్దాలు, లక్ష్మణేశ్వరంలో మత్తే సువర్ణరాజు, బిళ్ల బ్రదర్స్, కడలి ఆదినారాయణ, కోలపర్తి రామకృష్ణ, బాలం నాగేశ్వరరావు, వీరవల్లి బాలకృష్ణ, మద్దుల సురేష్ పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు అందించారని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన ఎస్.ఇల్లిందలపర్రు గ్రామంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరి భాస్కరరెడ్డి, సర్పంచ్ వనుం సూర్యనారాయణ, ఉపసర్పంచ్ గొలుగూరి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెనుమంట్రలో గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ 16వ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా పాత పోలీస్ స్టేషన్, మినరల్ వాటర్‌ప్లాంట్, వారపుసంత, సొసైటీ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేసారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, గరువు సర్పంచ్ ముదునూరి నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు గండి రామారావు, చింతపల్లి మంగాదేవి, తదితరులు పాల్గొన్నారు. జుత్తిగలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో సంధ్యాజ్యోతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తమనంపూడి వీర్రెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి, ఎస్.విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెలగలవారిపాలెంలో గ్రామ కమిటీ అధ్యక్షులు తాడి రాజారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మాంద్రు శాంతావెంకటేష్, మాజీ సర్పంచ్ తాడి అరుణకుమారి, పడాల సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మార్టేరులో గ్రామ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరి బ్రహ్మేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అల్లం బులిరెడ్డి, జిల్లా కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం భాస్కరరెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు సత్తి విష్ణుకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఓడూరులో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇందుకూరి హరివర్మ, సర్పంచ్ బుర్రా రవికుమార్ ఆధ్వర్యంలో, మల్లిపూడిలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్రి గోపాల్‌రెడ్డి, గుడిమెట్ల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

పెనుగొండలో..

పెనుగొండ: ఆరోగ్యశ్రీ ప్రజల ప్రాణాలను కాపాడిన నేతన స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర పీఏసీ మెంబర్ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు కొనియాడారు. మంగళవారం ఆచంటలో వైఎస్సార్ 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ నాయకులు పై కూటమి ప్రభుత్వం చేస్తున్న దాడులను అడ్డుకుని, నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీలు సబ్బితి సుమంగళి, కర్రి వాసు రెడ్డి, నాయకులు సుంకర సీతారామ్, కోట వెంకటేశ్వర రావు, కర్రి వేణు బాబు, మేడపాటి చంద్ర మౌళీశ్వర రెడ్డి, మన్నె సుబ్బారావు, పెచ్చెట్టి సత్యనారాయణ, నల్లిమిల్లి బాబిరెడ్డి, తప్పెట్ల వెంకటరావు, అద్దాల పెద్దిరాజు, కుక్కల కిరణ్ కుమార్, దొమ్మేటి రాంబాబు, కోటేశ్వ మధు, జి. సునీల్ వర్మ, గుబ్బల వీరబ్రహ్మం, పడాల అబ్బు రెడ్డి,ముత్యాల నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బాపిరెడ్డి, దేవేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ డాక్టర్ వైఎస్సార్ కూడలిలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు చిన్నం రామిరెడ్డి, మండల అధ్యక్షుడు బాపిరెడ్డి, పోడూరు రామయ్య, పలివెల శ్రీను, చరణ్, నూలి పవన్, తిక్కిరెడ్డి పవన్, గంగోలు మురళి, గంగాధర్, గుడాల దుర్గారావు పాల్గొన్నారు. ఇలపర్రులో జరిగిన కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ పులిదిండి మోహనరావు, సాదే గోపాలం, కోలాటి లలితకుమారి, కటికతల మోహనరావు, దిడ్ల ప్రసాద్, పాల్గొన్నారు. సిద్ధాంతంలో ఎంపీటీసి సభ్యుడు చిన్నం ఏడుకొండలు, రాయవరపు జోగి, ప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. వెంకట్రామపురం, వడలి, నడిపూడి, చినమల్లం, దేవ, ములపర్రుల్లోనూ వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

యలమంచిలిలో..

యలమంచిలి: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని 32 గ్రామాలలో మంగళవారం మహానేత విగ్రహాలకు ఆయన అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు, ఎంపీపీ వినుకొండ ధనలక్ష్మీ రవికుమార్‌తో కలసి మహానేత విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. చింతదిబ్బలో పార్టీ మండల కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్‌బాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాత్తూరి రంగరాజు, గుర్రాల వెంకట్రావు, వీరా ఉమాశంకర్, బొంతు వెంకట కర్ణారెడ్డి, ఇలపకుర్తి నరసింహారావు (పండు), మేడిది విజయ జ్ఞానమణి, పెంటపాటి నూకరాజు, అడబాల రామ్మోహనరావు, కుక్కల సూరయ్య, కడలి నరసింహస్వామి, మంద హరికుమార్, కల్యాణం గంగాధరరావు, మోకా నరసింహారావు, దొంగ విజయ్‌కుమార్, గుబ్బల శ్రీనివాస్, మానుకొండ సోమరాజు, పేరూరి జాన్ విల్సన్‌బాబు, మామిడిశెట్టి చిట్టిబాబు, యాండ్ర శ్రీనివాస్, గణపాబత్తుల ఏసుబాబు, ముప్పిడి కుమార్, మోకా ప్రేమ్‌చంద్, కుక్కల బాలచంద్రన్, గుడాల సురేష్, పెచ్చెట్టి రాంబాబు, పితాని శ్రీనివాస్, కడిమి బాలరాజు, పాలపర్తి సందీప్, గోనిపాటి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

జన హృదయ నేతకు జన నీరాజనం

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్రంలోనే కాదు దేశంలోనే అన్నదాత, ప్రాణదాత, అపర భగీరథుడు వంటి పేర్లతో స్మరించుకుంటూ నేటికి ప్రజల గుండెల్లో గూడు కట్టుకుని ఉన్న ఏకైక నాయకుడు ఎవరంటే ఠక్కున గుర్తుకు వచ్చేది దివంగత నేత, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరేనని నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. మంగళవారం పాలకొల్లు నియోజకవర్గంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. నరసాపురం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఉమాభాల అతిథిగా పాల్గొని స్థానిక పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి, అనంతరం అక్కడి నుండి మోటర్‌సైకిల్ ర్యాలీగా బయలుదేరి స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్దకు వచ్చి అక్కడున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు దుప్పట్లు, పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. స్థానిక 25వ వార్డులో స్థానిక వార్డు నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యలమంచిలి ఎంపీపీ యినకొండ ధనలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజులు నాయుడు, యడ్ల తాతాజీ, చెల్లెం ఆనందప్రకాష్, కర్రా జయసరిత, మద్దా చంద్రకళ, కోరాడ శ్రీనివాస్, ఉచ్చుల స్టాలిన్, పెన్మెత్స ఏసురాజు, ఖండవల్లి వాసు, యినకొండ రవి, వీరమల్లికార్జునుడు, జోగాడ ఉమామహేశ్వరరావు, జోగి వెంకటేశ్వర్లు, సాలా నర్సయ్య, పాలపర్తి కృపానాథ్, బండి రమేష్, మోర్త గిరీష్, రాపాక శివకుమార్, ఆర్‌పీ సత్యనారాయణ, వడ్లపాటి సురేష్, ఇస్సాక్ రాజు, వల్లీ, కోట రత్నరాజు, మాముదూరు మణి, బాకూరి సత్యనిరంజన్, నీలంశెట్టి సత్యప్రసాద్, విప్పర్తి నవీన్, గుడాల సురేష్, కెల్లా శ్రీను, పిల్లా అప్పాజీ, బోణం బులివెంకన్న, మామిడిశెట్టి చిట్టిబాబు, తలుపూరి బుజ్జి, యాండ్ర గోపి, చెన్ను విజయ్, కొరగింజల హనుమంతు, చల్లా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



పెనుగొండ: నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెనుమంట్ర: ఎస్.ఇల్లిందలపర్రులో వైఎస్సార్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి



పెనుమంట్ర: సొసైటీ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గూడూరి దేవేంద్రుడు



పాలకొల్లు సెంట్రల్: వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉమాభాల, చిత్రంలో గుడాల గోపి

ములపర్రు వైఎస్సార్ సీపీ కమిటీ ఎన్నిక



ములపర్రులో నూతన కమిటీ ఎన్నుకొని, డాక్టర్ వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

పెనుగొండ: ములపర్రు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా పితాని సత్తిబాబు(పండు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మహానేత డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యక్షుడిగా ఊటాల ధర్మారావు, కార్యదర్శిగా బోనం శ్రీనివాస్ సభ్యులను ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కేసరపల్లి రమేష్ బాబు, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి తవిటికి సత్యనారాయణ, బీసీ సెల ఉపాధ్యక్షుడు యాండ్ర శ్రీనివాస్, రైతు విభాగం అధ్యక్షులు కుర్తాకుల సుబ్రహ్మణ్యం, మాజీ అధ్యక్షుడు కలగట సాగర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్ల అందజేత



ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అందిస్తున్న మానవత, లయన్స్‌క్లబ్‌లు

పెనుగొండ: పెనుగొండలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలకు మానవత, లయన్స్ క్లబ్‌లు మంగళవారం ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అందించారు. పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆరు ఫ్యాన్లు, 20 ట్యూబ్ లైట్లును ప్రిన్సిపాల్ ఎస్.సుభాషిణీకి అందించారు. విద్యార్థుల ఇబ్బందులు వివరించిన వెంటనే స్పందించిన మానవత, లయన్స్ క్లబ్‌లకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు కొమ్ముల రామకృష్ణ, లయన్స్ అధ్యక్షుడు గాజుల బులిపుల్లారావు, కర్రి నరేంద్ర రరెడ్డి, బచ్చు నరసింహమూర్తి, వేండ్ర రామ నాగేశ్వరరావు, గాజుల శ్రీనివాస్, యలమర్తి నరసింహరావు, నూలి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ వినియోగంతో ఎంతో ఆదా



డ్రోన్ స్ప్రేయింగ్‌ను పరిశీలిస్తున్న ఏడీఏ రమేష్

పెనుగొండ: వ్యవసాయంలో డ్రోన్ వినియోగంతో సమయం, ఖర్చు ఆదా అవుతుందని వ్యవసాయ శాఖ ఏడీఏ ఎంవీ రమేష్ అన్నారు. మంగళవారం చినమల్లంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జడ్.వెంకటేశ్వరరావు, ప్రకృతి విభాగం డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజరు నూక రాజు సూచనలతో చినమల్లంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న వరి చేలల్లో వ్యవసాయ శాఖ 80 శాతం రాయితీలో అందించిన డ్రోన్‌తో 18 రకాలు బయోకల్చర్స్, కోడి గుడ్డు, నిమ్మరసం కలిపి స్ప్రేయింగ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బొక్కా ఏడుకొండలు, డివిజన్ ఇన్‌చార్జి వీరన్న గౌడ్, ఎంటీ ప్రేమలత, మండల ఇన్‌చార్జి ఆదినారాయణ, కె.నరేష్, శ్రీదేవి, పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి



చిట్టవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: ప్రతిరైతూ కూడా తప్పనిసరిగా ఈ-పంట నమోదు, ఈ-కేవైసీ చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీ) ప్రసాద్ అన్నారు. మండలంలోని గొంది చిట్టవరం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీ ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు వరిలో ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. మండలం వ్యవసాయ అధికారి అడబాల జ్యోషిల మాట్లాడుతూ వరిలో సస్యరక్షణ, కలుపు యాజమాన్యం గురించి వివరించారు. సర్పంచ్ తాడి లక్ష్మణరావు, గొల్ల రాజారావు, ఇబ్బా కేశవ వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కట్టుపాలెంలో..



యలమంచిలి: కట్టుపాలెంలో రైతులకు సూచనలిస్తున్న ఏఓ దుంగా బాల త్రిపుర సందరి

యలమంచిలి: ఖరీఫ్ పంట సాగు చేసిన రైతులంతా ఈ-పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి దుంగా బాల త్రిపుర సందరి కోరారు. కట్టుపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె రైతులకు పలు సూచనలిచ్చారు. ఈ-పంట నమోదు చేయించుకోకపోతే రైతులు సాగు చేసిన ధాన్యం కొనుగోలు చేయరని, వ్యవసాయ శాఖ నుంచి ఏ విధమైన పథకాలు వర్తించవని ఆమె చెప్పారు. కాబట్టి ఇంకా ఈ పంట నమోదు చేయించుకోని రైతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని ఆమె కోరారు. రైతులందరూ ఎరువుల వాడకంపై పూర్తి అవగాహనా కలిగి ఉండాలన్నారు. కాంప్లెక్స్ ఎరువులు దమ్ములోను లేదా నాట్లువేసిన 10రోజులలోపు మాత్రమే వినియోగించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్ఏ స్వప్న, నీటి సంఘం అధ్యక్షుడు ఆరిమిల్లి శ్రీనివాసరావు, బెజవాడ నారాయణరావు పాల్గొన్నారు.